క్లుప్తంగా

ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి

మోతీనగర్: ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ కరాటే, కుంగ్‌ఫూ వంటివి నేర్చుకోవాలని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో కరాటే, కుంగుఫూ నేషనల్ లెవెల్ చాంపియన్‌షిప్–2023 పోటీలు జరిగాయి. గాయత్రి నగర్‌కు చెందిన విద్యార్థులు రెండు గోల్డ్‌మెడల్స్, రెండు సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.

పరామర్శ



విజయభవానిని పరామర్శిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: మేడ్చల్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజయభవానిని అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం ఆస్పత్రిలో విజయ భవానిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సరైన చికిత్స అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు విన్నవించారు.

అల్పాహారం అందజేత

మోతీనగర్: లయన్స్ క్లబ్ బంజారా హిల్స్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మోతీనగర్ చౌరస్తాలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ శాఖ అధ్యక్షుడు కేల సురేష్ మాట్లాడుతూ... మొక్కల పంపిణీ, వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉచిత మెగా వైద్య శిబిరాలు, అన్నదానం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో మహా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాబురావు, సెక్రటరి శ్రీకాంత్, సీనియర్ సభ్యులు సత్యనారాయణ, రోణంకి జగన్నాథం, ఆవుల సంజీవ్‌పటేల్ పాల్గొన్నారు.

'సమాజం బలంగా ఉంటేనే హిందూ ధర్మం బలపడుతుంది'

మాదాపూర్: సమాజం అన్ని రంగాలలో బలంగా ఉన్నప్పుడే హిందూ ధర్మం బలపడుతుందని స్వామి విజ్ఞానానంద పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో ఆదివారం నిర్వహించిన వరల్డ్ హిందూ కాంగ్రెస్– 2023 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందూ ధర్మం బలంగా ఉంటే దేశం ఆర్థిక పరిపుష్టి సాధిస్తుందన్నారు. వరల్డ్ హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 26వ తేదీ వరకు బ్యాంకాక్‌లో వరల్డ్ హిందూ కాంగ్రెస్ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆర్థిక, విద్య, వైద్య, ఆరోగ్య, తదితర ఏడు అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మూడు వేలకు పైగా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఇప్పటికే అమెరికా దక్షిణ ఆఫ్రికా, వంటి దేశాల్లో హిందూ మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు. మూడో సదస్సును బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మాజీ డీజీపీ అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

బంజారాహిల్స్ ట్రాఫిక్ సీఐగా హరి

బంజారాహిల్స్: బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహరాజు అబిడ్స్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో 2009 బ్యాచ్‌కు చెందిన హరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఆయన మలక్‌పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పని చేశారు.

జూబ్లీహిల్స్ ఏసీపీ ఫోన్ నం.87126 61505

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ఏసీపీ డివిజన్‌ను ఇటీవలే ఏర్పాటు చేశారు. మొన్నటి వరకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ బంజారాహిల్స్ డివిజన్ ఏసీపీ పరిధిలో ఉండేది. కొత్తగా ఏర్పాటైన పోలీస్‌స్టేషన్లకు అనుబంధంగా కొత్తగా జూబ్లీహిల్స్ డివిజన్‌ను ఏర్పాటు చేసి ఏసీపీగా కట్టా హరి ప్రసాద్‌ను నియమించారు. ఆయన పరిధిలోకి జూబ్లీహిల్స్, ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లు వస్తాయి. ఇటీవలనే ఆయన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. జూబ్లీహిల్స్ ఏసీపీ పోస్టు కొత్తగా క్రియేట్ కావడంతో చాలా మందికి తెలియకపోవడంతో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఎవరికైనా సమస్యలున్నా, పోలీస్‌స్టేషన్లలో తమ సమస్యలు పరిష్కారం కాకున్నా 8712661505 నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు. ఫిర్యాదుదారులు మొదట తమ పరిధి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అక్కడ తమ సమస్యలు చెప్పుకోవడమే కాకుండా ఫిర్యాదు ఇవ్వాలని సమస్య పరిష్కారం కాకపోతే తనను నేరుగా సంప్రదించవచ్చని లేదంటే ఫోన్ నెంబర్‌లో కూడా సమాచారం ఇవ్వొచ్చని కోరారు. జూబ్లీహిల్స్, ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదుదారులు, బాధితులు, ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్న వారు తనను ఫోన్‌లో సంప్రదించవచ్చన్నారు.

తొమ్మిదేళ్లలో 90 ఏళ్ల అభివృద్ధి సాధించాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ శిరీషతో కలిసి శంకుస్థాపన చేశారు. కైత్లాపూర్‌లోని హిందూ శ్మశానవాటిక పనులు, హబీబ్‌నగర్‌లోని ముస్లిం శ్మశానవాటికకు సంబంధించి వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏపీహెచ్‌బీ కాలనీలోని పార్కును ప్రారంభించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష

రూ.1.3కోట్లతో పనులు

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలాజీనగర్ డివిజన్‌లో 1 కోటి 30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. నియోజవకర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కొరత లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 98 శాతం పనులను పూర్తి చేసుకోగలిగామని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలతో వేలాది మందిని ఆదుకున్నాం..

◆ అందులో భాగంగానే ఎక్కడికక్కడ ప్రత్యేక పార్కుల ఏర్పాటుతో పాటు అన్నిమతాల వారికి శ్మశానవాటికల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలోని వేలాది మంది ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకున్నామని చెప్పారు. కేవలం 9ఏళ్లలో 90 ఏళ్ల అభివృద్ధి సాధించామన్నారు.

వర్షాన్ని తట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం

◆ అందుకు నిదర్శనగా ప్లై ఓవర్లు, అండర్‌పాస్ బ్రిడ్జిలు, గ్రేవ్‌యార్డులు, 24 గంటల విద్యుత్ ఇంటింటికీ మంచినీరు వంటి అనేక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో భూగర్భ పైపులైన్ల నిర్మాణంతో ఎంతటి వర్షానైనా తట్టుకునేటట్లు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వర్షాన్ని తట్టుకునేలా నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. ఇప్పటికే సగం పనులు పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బాబురావు, అధికారులు ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్ పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మోతీనగర్: అల్లపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. సోమవారం ఉదయం 10 గంటలకు హరినగర్ కమ్యూనిటీహాల్, వీవీనగర్ రోడ్‌నం.1, సఫ్దర్ నగర్ మసీదు, రాజీవ్‌గాంధీ నగర్ ఈబ్లాక్ వద్ద సీసీరోడ్డు లేయింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొంది. అదే విధంగా ఆర్‌కే సొసైటీలో ఇండోర్ షటిల్ కోర్టు, పార్కులను ప్రారంభిస్తారని తెలిపింది. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో రావాలని కోరింది.

ఉదయం 10గంటలకు 10నిమిషాలు

మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం 'ఉదయం 10 గంటలకు 10 నిమిషాల' పరిశుభ్రత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎంటమాలజీ సిబ్బంది కాలనీల్లో తిరిగి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని.. అప్పుడే దోమల బెడద ఉండదన్నారు.

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలోని 3వ ఫేజులో ఎల్ఐజీ, ఎంఐజీ ప్లాట్ల స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో ఆదివారం ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ సూపర్‌వైజర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ల పక్కన, ఇళ్ల పక్కన పేరుకుపోయిన నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తితో మలేరియా, డెంగీ బారిన పడే అవకాశం ఉందన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే నీరు పూర్తి స్థాయిలో డ్రైనేజీలోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో జనగామ సురేష్ రెడ్డి, కామిని నర్సింహారెడ్డి, కట్టా నరసింగరావు, చెన్నారెడ్డి, సత్యనారాయణ రాజు, రామరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సాయినగర్ వెస్ట్, రాఘవేంద్రకాలనీలో ర్యాలీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఏఈ ఉషారాణి

ఎంటమాలజీ సిబ్బంది సూచనలు పాటించాలి

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్, రాఘవేంద్రకాలనీలో ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఎంటమాలజీ ఏఈ ఉషారాణి, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇళ్లలో పూల కుండీలు, డ్రమ్ముల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వతో దోమలు వ్యాప్తి చెంది మలేరియా జ్వరం, చికూన్ గన్యా, మెదడువాపు, బోదకాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, జి. ప్రభాకర్, కాయితి నరసింహులు, స్వరూపారాణి, ఉమేష్, సంతోష్, సాయిగౌడ్, ఎంటమాలజి సూపర్‌వైజర్ డి. నరసింహులు, సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ ఫేజ్‌-3లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



కైత్లాపూర్‌కాలనీలో నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు కైత్లాపూర్‌కాలనీలో ఆదివారం బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ఆహారం, తాగునీరు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాలకు రోడ్లపై వరద నీరు నిలిచిపోవడం, రవాణా సౌకర్యాలు స్తంభించడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు సౌజన్యంతో అందరికీ నిత్యావసరాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిదులు చొరవ తీసుకొని వెంటనే వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకర్‌రావు, గురుప్రసాద్, దేశబత్తుల సుధారవి, వినోద్‌కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

ఫీజుల చెల్లింపులో ర్యాంకుల పరిమితి ఎత్తివేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఫీజుల చెల్లింపులో బీసీ, ఈబీసీ విద్యార్థులకు ర్యాంకుల పరిమితిని ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 వేల ర్యాంకులోపు విద్యార్థులకు ఫీజులు చెల్లించి ఆపైన వచ్చిన ర్యాంకు వారికి చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నిర్ణయంతో బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో లక్షకు పైగా ఫీజులుండగా ప్రభుత్వం చెల్లించేది కేవలం రూ. 35 వేలు మాత్రమే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు తరహా బీసీలకూ పూర్తిఫీజు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ నేతలు సింగం నగేష్, బొడ్డుపల్లి సంజీవ్ పాల్గొన్నారు.

బీమా తీసుకుంటేనే జీవితానికి ధీమా

కాంగ్రెస్ నేత గొట్టిముక్కల వెంగళరావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేరళ కాలనీలోని ఎన్‌సీఎస్ గార్డెన్‌లో జరిగిన తెలంగాణ సేవ ట్యాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ బీమా పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు హాజరై డ్రైవర్లకు బీమా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు బీమా తీసుకుంటే జీవితానికి ధీమా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీడీఏ రాష్ట్ర, గౌరవ అధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, అధ్యక్షుడు పింగిలి సంపత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి సంతోష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నూనె సుధాకర్, జాయింట్ సెక్రటరీ సంజీవులు, సలహాదారులు మెరుగు నగేష్, భాస్కర్‌గౌడ్, అంజన్న, గురుమూర్తి, గోవింద్‌గౌడ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



కేరళకాలనీలో డ్రైవర్స్‌కు బీమా కార్డుల పంపిణీ చేస్తున్న గొట్టిముక్కల వెంగళరావు

బాధ్యతల స్వీకరణ

అమీర్‌పేట: ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరావుకు పలువురు నేతలు అభినందనలు తెలిపారు. ఎస్ఆర్‌నగర్ పాత పోలీస్‌స్టేషన్‌లోని కార్యాలయంలో ఆదివారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు మధుసూదన్‌రావు, సంజీవ్‌గాంధీ కాలనీ అధ్యక్షులు షాబాద్ శ్రీనివాస్‌రావు, శేఖర్, ప్రభు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌గా రాంప్రసాద్

ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా రాంప్రసాద్‌ను నియమించారు. ఇదే స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న రాంప్రసాద్‌ను అధికారులు లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనకు స్పందన



కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనలో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో కొనసాగుతున్న కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు సంజయ్ జైన్, వినోద్ జైన్ తెలిపారు. ఈ మేళాలో దేశంలోని పలు రాష్ట్రాల్లో చేనేత కార్మికులు తయారు చేసిన చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేళా ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. అన్నిరకాల డెబిట్, క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఆగస్టు 10 వరకు మాత్రమే ఈ మేళా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర ప్రాంత వాసులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

ఘనంగా టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ విద్యార్థి పరిషత్తు (టీజీవీపీ) 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మిలిటెంట్ ఉద్యమాలు చేసిన టీజీవీపీ నేడు నిరుద్యోగ, విద్యార్థుల సమస్యల పై పోరాడుతుందన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగయ్య, ఓయూ అధ్యక్షులు రాజేష్, రవీంద్రరాజు, రఘు, సతీష్, మహేందర్ పాల్గొన్నారు.

పర్మనెంట్ కోసం పదేళ్లుగా పోరాటం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాల పర్మనెంట్ కోసం వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు పదేళ్లుగా పోరాడుతున్నామని వర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం వర్సిటీల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బొయినపల్లి వినోద్‌కుమార్, మంత్రులు నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, జగదీశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌కు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ పరుశురాం మట్లాడుతూ.. ఉద్యోగాల పర్మనెంట్ కోసం గతంలో సీఎం కేసీఆర్‌ను, మంత్రులు, ఉన్నత విద్య మండలి అధికారులు, వైస్ ఛాన్స్‌లర్లకు వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ పై మౌనం వీడాలని కోరారు. నేడు (31న) జరిగే క్యాబినెట్ సమావేశంలో పర్మనెంట్ చేయాలని వినతిలో కోరారు.



వినోద్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న అధ్యాపకులు

ఓయూ ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు



లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు పారుపల్లి నియమితులయ్యారు. ఇటీవల ప్రభుత్వం నగరంలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ చేపట్టింది. దీంతో ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న భాస్కర్ బేగంపేట పీఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఓయూ పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆంజనేయులు ఇక నుంచి ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించనున్నారు.

బంజారాహిల్స్ డీఐగా షేక్ జకీర్ హుస్సేన్

బంజారాహిల్స్: బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా షేక్ జకీర్ హుస్సేన్‌ను నియమిస్తూ నగర పోలీస్ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు బంజారాహిల్స్ డీఐగా ఉన్న కె. ప్రవీణ్‌కుమార్ ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో ఆయనను ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. తాజాగా నియమితులైన జకీర్ హుస్సేన్ 2009 బ్యాచ్‌కు చెందిన వాడు.

ప్రతిరోజూ యోగా చేయాలి

శ్రీనగర్‌కాలనీ: ప్రతిరోజూ అందరూ యోగా చేయాలని తెలంగాణ యోగా టీచర్స్ కో ఆర్డినేషన్ కమిటీ ప్రతినిధులు రవికిషోర్, సత్యారెడ్డి, టీసరర్ తెలిపారు. ఆదివారం శ్రీనగర్‌కాలనీలో విశ్వ ఫిట్‌నెస్ సెంటర్‌లో తెలంగాణ యోగా టీచర్స్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్‌ను నిర్వహించారు.

కాంగ్రెస్‌లో మహిళలకు సముచిత గౌరవం

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

కూకట్‌పల్లి: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుణ్యవతి తాళ్లూరి, నాదెండ్ల వీరయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటు సమాన గౌరవాన్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి మండలిలో మహిళలకు ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించిందన్నారు. వారికి వడ్డీ లేని రుణాలను అందించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు.

◆ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ.. మహిళా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయం కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కంకణబద్ధులవ్వాలన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించటానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, వివిధ డివిజన్ల అధ్యక్షురాళ్లు విజయలక్ష్మీ, అధ్యక్షురాలు రజిత, మారుతి, అధ్యక్షురాలు భారతమ్మ, బోజమ్మ, జ్యోతి, కృష్ణవేణి, రాధా తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి, సత్యం శ్రీరంగం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు



ఆల్విన్‌కాలనీ: శ్రీసాయి అలేఖ్య సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాల మహోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పోతరాజుల నృత్యాలు, శివసత్తుల విన్యాసాలు, డప్పు దరువులు, చిన్నారుల, మహిళల కోలాటాలతో కనుల పండుగగా జరిగింది. వేడుకల్లో సంస్థ నిర్వాహకురాలు అరుణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రాయదుర్గం: విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై శంఖారావం పూరించేందుకు ఏబీవీపీ హెచ్‌సీయూ శాఖ అధ్యక్షుడు అక్షయ్, కార్యదర్శి ఆకాశ్ ఆధ్వర్యంలో హెచ్‌సీయూలోని ప్రధాన గేటు సమీపంలో ఆదివారం 'కదనభేరి' సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శంఖారావం పూరించేందుకు ఏబీవీపీ ఆధ్వర్యంలో కదనభేరి కార్యక్రమాన్ని ఆగస్టు 1న మధ్యాహ్నం 3 గంటలకు నగరంలోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హెచ్‌సీయూ ఉపాధ్యక్షులు ఫణీంద్ర, తులసీరామ్, తరుణ్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రావణ్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు మహేష్, నాయకులు రాజేంద్రమీనా పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'క్లీనింగ్ డ్రైవ్'



సేకరించిన వ్యర్థాలు, చెత్తాచెదారం బ్యాగులతో ఏబీవీపీ నాయకులు

రాయదుర్గం: అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలోని స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్(ఎస్ఎఫ్‌డీ) ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. క్యాంపస్‌లోని మెన్స్ హాస్టల్ సీ, ఎన్ఆర్ఎస్ పరిసరాలలో వ్యర్థాలను తొలగించారు. హెచ్‌సీయూ ఏబీవీపీ అధ్యక్షుడు అక్షయ్, కార్యక్రమ కన్వీనర్ దర్శా, బిప్లవ్ మాట్లాడుతూ.. హెచ్‌సీయూ క్యాంపస్ క్లీన్ అండ్ గ్రీన్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతియేటా క్యాంపస్‌లో మొక్కలు నాటడం, క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆకాశ్, ఫణీంద్ర, తులసీరామ్, శ్రావణ్, మహేష్, రాజేంద్ర, ధర్మవీర్, నిశాంత్, పర్ణిక, అనీల్, కైలాస్, దేవేందర్ పాల్గొన్నారు.